

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 243 బుధవారం 02 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

### బటన్ నొక్కడానికి రాలేదు

# పేదలకు భరోసా ఇవ్వడానికే వచ్చా



- పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి
- రెండేళ్లలో పింఛన్లకే రూ.73,500 కోట్లు, సంక్షేమానికి రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు
- ఆడబిడ్డలకు త్వరలో ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణ సదుపాయం
- రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు, ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి

**అమరావతి**

నేను కేవలం పింఛన్లు ఇవ్వడానికి, బటన్ నొక్కడానికి ఇక్కడికి రాలేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పేదలకు భరోసా కల్పించి, వారిలో ధైర్యం నింపేందుకే వచ్చానని ఉద్ఘాటించారు. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. సరిగ్గా 31 ఏళ్ల కిందట ఇదే రోజున తాను మొదటిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంపై కీలక ప్రసంగం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పింఛన్లు అందిస్తున్నామని సీఎం తెలిపారు. గడచిన రెండేళ్లలో పెన్షన్ల కోసమే రూ.73,500 కోట్లు వెచ్చించామని వివరించారు. - మిగతా3లో



## భారత జీడీపీ వృద్ధిపై ప్రధాని మోదీ హర్షం

- రాహుల్ గాంధీకి పరోక్షంగా చురకలు
- ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రధాని మోదీ వీడియో సందేశం
- రాహుల్ గాంధీకి పరోక్ష చురకలు
- విపక్షాల అసత్య ప్రచారాలకు జీడీపీ లెక్కలే సమాధానమన్న మోదీ

### నేడు ఉత్తరాంధ్రకు

# గోదారమ్మ

- సాకారం కానున్న చిరకాల స్వప్నం
- పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు
- పాయకరావుపేట దార్లపూడి వద్ద సీఎం చంద్రబాబు జలహారతి
- ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు, కూటమి ప్రజాప్రతినిధులు



**అమరావతి**

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల నిరీక్షణ ఫలించింది. వారు ఎన్నో ఏళ్లుగా కంటున్న జల కల నెరవేరే శుభ ఘడియలు రానే వచ్చాయి. గోదారమ్మ ఉత్తరాంధ్ర నేలను ముద్దాడే చారిత్రక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి సహా ఉత్తరాంధ్ర జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు గోదావరి జలాలు పరుగులు తీస్తున్నాయి. సెప్టెంబర్ 2న (బుధవారం) అనకాపల్లి జిల్లా పాయకరావుపేట సమీపంలోని దార్లపూడి వద్ద గోదావరి జలాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అఖండ హారతి ఇవ్వనున్నారు. క్రాస్ రెగ్యులేటర్‌ను ఆన్ చేసి జలాలను విడుదల చేస్తారు. ఈ చారిత్రక ఘట్టానికి కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పాయకరావుపేటలో గోదావరి జలహారతి కార్యక్రమం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ కార్యక్రమ ఏర్పాట్లను కూటమి ప్రజాప్రతినిధులు - మిగతా3లో



## ఎన్‌పీఎస్‌లో భారీ మార్పులు

- 5 కొత్త కేటగిరీలు.. అక్టోబర్ 1 నుంచి రూ.200 ఛార్జీ!
- ఎన్‌పీఎస్ పథకాలకు కొత్త వర్గీకరణ విధానం
- ఈక్విటీ ఆధారంగా ఐదు కేటగిరీలు
- అక్టోబర్ 1 నుంచి రూ.200 చేరిక ఛార్జీ
- రూ.50 చొప్పున నాలుగు విడతల్లో వసూలు

### స్థానిక ఎన్నికలకు

# కసరత్తు

- రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు 1,36,326 పోలింగ్ స్టేషన్లు
- రాష్ట్రంలో మొత్తం 13,278 గ్రామపంచాయతీలన్న ఎస్ఈసీ అనిల్‌చంద్ర పునేఠా
- పోలింగ్ స్టేషన్ల అంశంలో అభ్యంతరాలు, క్లెయిమ్‌లు తీసుకున్నామని వ్యాఖ్య




**అమరావతి**

రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లలో అధికార యంత్రాంగం కసరత్తు చేస్తున్నారు. మరోవైపు సమగ్ర ఓటర్ల నమోదు ప్రత్యేక జాబితా (సర్) ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. ప్రతి పంచాయతీలో ఇంటింటా సర్వే పూర్తి చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు, పోలింగ్ కేంద్రాల జాబితా తయారీ ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా కీలక పోలింగ్ కేంద్రాల జాబితా తయారీని పూర్తి చేశారు. గరిష్ఠంగా 650 మంది ఓటర్లను మించకుండా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు పోలింగ్ స్టేషన్ల గుర్తింపు ప్రక్రియను వివిధ జిల్లాల కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పూర్తి చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించారు. ఏపీలో పంచాయతీ ఎన్నికలకు 1,36,326 పోలింగ్ స్టేషన్లు గుర్తించినట్లు - మిగతా3లో

### పట్టణ పేదల సొంతింటి


# కల సాకారం



- ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- పీఎంఏవై-2.0 కింద పట్టణ పేదలకు ఇళ్లు
- ఒక్కో లబ్ధిదారుకు రూ.2.89 లక్షల ఆర్థిక సాయం
- తొలి విడతగా 17,912 గృహాల నిర్మాణానికి ప్రభుత్వ అనుమతి

**అమరావతి**

పేదల సొంతింటి కల సాకారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఆర్థిక కారణాల వల్ల నివాస స్థలాలు ఉండి ఇల్లు కట్టుకోలేని వారి ఆశలకు ఇప్పుడు రెక్కలు వచ్చాయి. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన-పట్టణ పథకం 2.0 కింద ఇళ్లు మంజూరు కానున్నాయి. దీంతో పట్టణాల్లో ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడతగా 17,912 ఇళ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయి. ఇందుకోసం రూ.447.80 కోట్లు విడుదల చేసేందుకు సోమవారం పరిపాలనా అనుమతులు జారీ చేసింది. ఈ ఇళ్ల నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.2.50 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయనున్నాయి. ఇందులో కేంద్రం వాటా రూ.1.50 లక్షలు కాగా, రాష్ట్రం వాటా రూ.లక్షగా ఉంది. అదనంగా వీబీ జీరామ్‌జీ (ఉపాధి హామీ పథకం) కింద రూ.27,000, స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12,000 అదనంగా సమకూరనున్నాయి. మొత్తంగా, ఒక్కో ఇంటి - మిగతా3లో




## విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లు ఉపసంహరణ

- కఠిన చర్యలు ఉండవు : జేపీ నడ్డా
- సీజేపీ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలకు సంబంధించిన కేసులపై కేంద్రం కీలక ప్రకటన
- దిల్లీలో నమోదైన అన్ని కేసులను వెనక్కి తీసుకుంటామని నడ్డా వెల్లడి

## సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

- నీట్ పేపర్ లీకేజీ ఆందోళనకారులపై ఎఫ్ఐఆర్‌లు ఎత్తివేత..
- ఢిల్లీతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆందోళనలో పాల్గొన్నవారిపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు రద్దు
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 142ను ఉపయోగించి కోర్టు ఈ నిర్ణయం
- ఆందోళనల్లో పాల్గొన్న యువత, విద్యార్థులకు భారీ ఊరట
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని బెంచ్ ఈ తీర్పు వెల్లడి



# బటన్ నొక్కడానికి రాలేదు పేదలకు భరోసా ఇవ్వడానికే వచ్చా

-మొదటిపేజీ తరువాయి

అలాగే, మొత్తం సంక్షేమం కోసం రూ.లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. పేదలకు చేయూతనిస్తే ఏదైనా సాధించే సత్తా వారికి ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పేదల పట్ల తమ ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి ఉందన్నారు. సంక్షేమం అనేది పేదవాడిని నిలబెట్టేలా ఉండాలని సూచించారు.

మహిళా సాధికారత : ఆడబిడ్డలు ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బంది పడకూడదని ఉచిత బస్సు ప్రయాణం తీసుకువచ్చామని సీఎం చెప్పారు. రాబోయే రోజుల్లో ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామన్నారు. మహిళలకు కష్టం రాకూడదనే ఉద్దేశంతో 'దీపం' పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని 33 శాతం రిజర్వేషన్లు తెచ్చామన్నారు. ఆర్టీసీలో మహిళా కండక్టర్ల వ్యవస్థను తానే తీసుకువచ్చానని, త్వరలో మహిళా డ్రైవర్లను కూడా ప్రోత్సహిస్తామని ప్రకటించారు.

రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు, ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని చంద్రబాబు స్పష్టం చేశారు. నరసాపురంలో దేశంలోనే నంబర్ వన్ ఆక్వా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామన్నారు. నిన్ననే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించానని, దానికి రూ.4 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. రేపు గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తీసుకెళ్తున్నామని, కొండలు, గుట్టలు తొలిచి మరీ నీటిని తరలిస్తామన్నారు. నదుల అనుసంధానంతో భవిష్యత్తులో నీటి ఇబ్బందులు ఏమాత్రం



రావని భరోసా ఇచ్చారు.

**తలసరి ఆదాయం పెంపు**

ప్రస్తుతం మన తలసరి ఆదాయం రూ.3 లక్షలుగా ఉందని, 2047 నాటికి దానిని రూ.54 లక్షలకు చేర్చడమే లక్ష్యమని సీఎం వివరించారు. తలసరి ఆదాయం పెరిగితే ఆటోమేటిక్?గా పేదల సంపద వృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని గుర్తు చేశారు. భవిష్యత్తు అంతా పర్యాటక రంగానిదేనని, ఆ రంగాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గత పాలకులు కేవలం బటన్లు నొక్కి రోడ్లకు గుంతలు పెట్టారని ఎద్దేవా చేశారు. వైఎస్సార్సీపీ పాలనలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని, కానీ కూటమి ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా పెంచలేదని స్పష్టం చేశారు. తాము ఏ మంచి పని చేసినా వైఎస్సార్సీపీ అడ్డుపడుతోందని మండిపడ్డారు. సూపర్ సిక్స్‌లో భాగంగా మెగా డీఎస్సీ వేస్తుంటే దాన్ని అడ్డుకునేందుకు కోర్టులో ఏకంగా 350 కేసులు వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని, మీ పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫొటో అవసరం లేదని తేల్చి చెప్పారు.

**కూటమి ప్రభుత్వ లక్ష్యం**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తపన, అనుభవంతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిలో దూసుకెళ్తోందని సీఎం అన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును ఎన్నటికీ మర్చిపోలేనని, ఎంత సేవ చేసినా రుణం తీర్చుకోలేనని భావోద్వేగానికి గురయ్యారు. 45 ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు టీడీపీకి అండగా నిలుస్తున్నాయని గుర్తు చేశారు. వడ్డెరలకు మైనింగ్ లీజులు, గౌడ కులస్తులకు మద్యం షాపులు కేటాయిస్తున్నామని చెప్పారు. రాష్ట్రాభివృద్ధి మరింత వేగంగా జరగాలంటే ప్రజలు తమ సలహాలు, సూచనలు అందించాలని ముఖ్యమంత్రి కోరారు. మద్యం షాపులు కేటాయిస్తున్నామని చెప్పారు. రాష్ట్రాభివృద్ధి మరింత వేగంగా జరగాలంటే ప్రజలు తమ సలహాలు, సూచనలు అందించాలని ముఖ్యమంత్రి కోరారు.

# రోల్ మోడల్ నియోజకవర్గం మంగళగిరి

**గుంటూరు :** విద్యా, ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గం రూపురేఖలు వేగంగా మారిపోతున్నాయి. ప్రభుత్వ నిధులతో పాటు భారీగా కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు, పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్షిప్ విధానాలను అనుసంధానిస్తూ వేల కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నారు. చేనేత కార్మికుల కోసం ప్రత్యేక బిజినెస్ సెంటర్లు, స్వర్ణకారుల కోసం ప్రత్యేక హబ్, అత్యాధునిక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు, మోడల్ రైతుబజార్లు, విశాలమైన రహదారుల నిర్మాణం వంటి ప్రాజెక్టులతో మంగళగిరిని ఒక రోల్ మోడల్ నియోజ కవర్గంగా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోంది. ప్రజాప్రతినిధిగా తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడం అభినం దనీయమే అయినప్పటికీ, ఇదే తరహా ప్రాధాన్యత, నిధుల ప్రవాహం రాష్ట్రంలోని మిగిలిన 174 నియోజకవర్గాలకు ఎందుకు లభించడం లేదనే ప్రశ్న రాజకీయంగా, పాలనాపరంగా పెద్ద ఎత్తున వ్యక్తమవుతోంది. భారతీయ రాజకీయాల్లో ముఖ్యమంత్రులు, శక్తివంతమైన మంత్రులు, కీలక నేతలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాలకు ఎక్కువ నిధులు తరలడం కొత్తేమీ కాదు. గతంలో కుప్పం, పులివెందుల, గజ్వేల్ వంటి నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధి దీనికి నిదర్శనం. అయితే, ప్రభుత్వ అధికారిక బడ్జెట్ పరిమితంగా ఉన్నప్పుడు, ఒకే నియోజకవర్గానికి ప్రాధాన్యత పెరిగితే సహజంగానే ఇతర ప్రాంతాల్లో అభివృద్ధి మందగిస్తుందనే ఆందోళన స్థానిక శాసనసభ్యుల్లోనూ, ప్రజల్లోనూ వ్యక్తమవుతుంది. సమాన వికేంద్రీకరణ జరగకపోవడం వల్ల ప్రాంతీయ అసమానతలు పెరిగే ప్రమాదం ఉందిమంగళగిరిలో జరుగుతున్న అభివృద్ధికి కేవలం ప్రభుత్వ బడ్జెట్ ఒక్కటే కారణం కాదు. నారా లోకేష్ తనకున్న ఐటి మంత్రి హోదా, కార్పొరేట్ సంస్థలతో ఉన్న సాన్నిహిత్యాన్ని ఉపయోగించి భారీగా సిఎస్ఆర్ నిధులను, పెట్టుబడులను ఆకర్షించగలుగుతున్నారు. పీఫోర్ మోడల్ ద్వారా ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నారు. అయితే, రాష్ట్రంలోని సాధారణ ఎమ్మెల్యేలకు లేదా మంత్రులకు ఇటువంటి కార్పొరేట్ నెట్‌వర్కింగ్ లేదా పెట్టుబడులను ఆకర్షించే అవకాశం లేకపోవడం వల్ల వారు




కేవలం ప్రభుత్వ గ్రాంట్లపైనే ఆధారపడాల్సి వస్తోంది. ఇది నియోజకవర్గాల మధ్య అభివృద్ధి వ్యత్యాసానికి ప్రధాన కారణమవుతోంది. 2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి లోకేష్ ఓటమి పాలైనప్పటికీ, ఆ తర్వాత నియోజకవర్గంలోనే ఉంటూ సొంత నిధులతో అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి 2024లో భారీ మెజారిటీతో విజయం సాధించారు. తన రాజకీయ భవిష్యత్తుకు, నాయకత్వ పటిమకు మంగళగిరిని ఒక షోకేస్ గా మార్చాలనేది ఆయన వ్యూహం. ఈ మోడల్ ద్వారా తాను కేవలం ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా అభివృద్ధి ప్రదాతనని నిరూపించుకోవాలని భావిస్తున్నారు. అయితే, ఇది అధికార పార్టీకి చెందిన ఇతర ఎమ్మెల్యేలపై ప్రజా ఒత్తిడిని పెంచుతోంది. మా ఎమ్మెల్యే కూడా లోకేష్ లాగా నిధులు ఎందుకు తేలేకపోతున్నారు అనే ప్రశ్న సాధారణ ప్రజల నుంచి వస్తోంది.మంగళగిరిలో అమలు చేస్తున్న సిఎస్ఆర్, పీఫోర్ , ఇన్నోవేటివ్ ఉపాధి నమూనాలు . అయితే, ఈ మోడల్ కేవలం ఒక్క నియోజకవర్గానికే పరిమితం కాకూడదు. రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక విధివిధానాన్ని రూపొందించి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాలలో ప్రాధాన్యత ఆధారంగా ఊఖీ నిధులను సమంగా పంపిణీ చేసే వ్యవస్థను తీసుకురావాలి. ప్రతి జిల్లాకు లేదా నియోజకవర్గానికి పెట్టుబడులను ఆకర్షించేలా స్థానిక ఎమ్మెల్యేలకు సాంకేతిక, పాలనాపరమైన మద్దతును ప్రభుత్వం అందించినప్పుడే మంగళగిరి అభివృద్ధి మోడల్ సక్సెస్ అయినట్లు అనుకోవచ్చు. ఆకర్షించేలా స్థానిక ఎమ్మెల్యేలకు సాంకేతిక, పాలనాపరమైన మద్దతును ప్రభుత్వం అందించినప్పుడే మంగళగిరి అభివృద్ధి మోడల్ సక్సెస్ అయినట్లు అనుకోవచ్చు.

# మూడు మేయర్ సీట్లపై కమలం పార్టీకి పట్టు

**విశాఖపట్టణం :** ఇటు టీడీపీ. ఇటు జనసేన. కూటమిలోని ఈ రెండు పార్టీలు.. స్థానిక ఎన్నికలపై ఎవరి లెక్కల్లో వారు బిజీగా ఉన్నారు. బీజేపీ కూడా సైలెంట్‌గా ఉంటూనే పకడ్బందీ ప్లానింగ్స్ చేస్తోందట. కార్పొరేషన్ ఎన్నికల్లో డైరెక్ట్ ఫైట్‌ను దృష్టిలో పెట్టుకొని వ్యూహాలకు పదును పెడుతోందట కమలం పార్టీ. విశాఖ మేయర్ పీఠంపై బీజేపీ స్పెషల్ ఫోకస్ పెట్టిందట. ఏపీ నగర పాలక సంస్థల్లో గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అతిపెద్దది. 125 డివిజన్ల డీలిమిటేషన్ ప్రాసెస్ కూడా జరగబోతోంది. విశాఖ జిల్లాతో పాటు అనకాపల్లి జిల్లాలో విస్తరించి ఉంది. అందుకే ఇక్కడ మేయర్ పీఠం అంటే దాదాపు క్యాబినెట్ మంత్రితో సమానం అన్నట్లుగా భావిస్తున్నారు.ఆంధ్ర ప్రదేశ్ వార్తలుఏడాదికి ఐదారు వేల కోట్ల బడ్జెట్ ఉండే గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పీఠం అంటే చాలా పెద్ద పదవి అనే చెప్పొచ్చు. ప్రత్యక్ష ఎన్నికలు జరగబోతుండటంతో తమ పార్టీ అభ్యర్థిని రంగంలోకి దించాలని మూడు పార్టీలు ఆశిస్తున్నాయి. బీజేపీ ఈ మేయర్ పీఠాన్ని తమకు విడిచి పెట్టాలని కోరాలని డిసైడ్ అయిందట.1979లో కాంగ్రెస్ పార్టీతో పోటీపడి మరీ ప్రత్యక్ష ఎన్నికల్లో మేయర్ పీఠాన్ని సొంతం చేసుకుంది బీజేపీ. అప్పుడు జనసంఘ్ రూపంలో ఉన్న బీజేపీ.. తొలిసారి విశాఖ మేయర్ అభ్యర్థిని గెలిపించుకొని హిస్టరీ క్రియేట్ చేసింది. ఇప్పటికీ విశాఖ నగరంలో బీజేపీకి మంచి పట్టు ఉన్నట్లు చెబుతుంటారు. మొన్నటి ఎన్నికల్లో విశాఖ ఎంపీ సీటు బీజేపీకి ఇస్తారని ప్రచారం నడిచింది. కాని పొత్తుల్లో భాగంగా పక్కనున్న అనకాపల్లి స్థానం బీజేపీకి దక్కగా.. అక్కడి నుంచి కమలం పార్టీ ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్ గెలిచారు. విశాఖ గ్రేటర్ పరిధి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా కొంత విస్తరించి ఉంటుంది. దీంతో తమకు గ్రేటర్ పీఠం



ఇస్తే ఈజీగా గెలుచుకోవచ్చనే అంచనాల్లో ఉందట కమలం పార్టీ. సేమ్‌టైమ్ గత ఎన్నికల్లో తమకు విశాఖ ఎంపీ సీటు ఇవ్వకపోవడంతో.. ఇప్పుడు మేయర్ పీఠం అయినా వదిలేయాలని రిక్వెస్ట్ చేస్తున్నారు బీజేపీ నేతలు.విశాఖ మేయర్ సీటుతో పాటు.. విజయవాడ, తిరుపతి నగర పాలక సంస్థలపై కూడా బీజేపీ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గ్రేటర్ విశాఖ పరిధిలో బీజేపీకి ఓ ఎమ్మెల్యే, మరో ఎంపీ ఉన్నారు. 2014లో కూడా విశాఖ ఎంపీ సీటును బీజేపీ గెలిచింది. దీంతో తమకు పట్టున్న చోట మేయర్ సీటు దక్కించుకొని.. ఇంకా బలం పెంచుకునే ప్లాన్‌లో ఉన్నారట కమలనాథులు. ఇక గత ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సీటును గెలుచుకున్న బీజేపీ.. బెజవాడ మేయర్ సీటుకోసం పట్టుబట్టేందుకు రెడీ అవుతోందట. తిరుపతి మేయర్ స్థానం కూడా తమకే ఇవ్వాలని కోరబోతోందట. కూటమి పెద్దల భేటీలో తమ వాదనను బలంగా వినిపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. స్టేట్ మొత్తంలో అర్బన్ ఏరియాల్లో తమ ప్రాతినిధ్యాన్ని మరింత పెంచుకోవాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్ పదవుల్లో పార్టీకి తగిన ప్రాధాన్యం దక్కేలా సీట్ల సర్దుబాట్లపై దృష్టి పెట్టాలని బీజేపీ డిసైడ్ అయిందట.రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 88 మున్సిపాలిటీలు, 18 నగర పంచాయతీలు ఉన్నాయి. వీటిలో మేయర్, మున్సిపల్ ఛైర్మన్ పదవుల పంపకంపై ఇప్పటి నుంచే రాజకీయ చర్చలు మొదలైనట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా విశాఖతో పాటు విజయవాడ, తిరుపతి నగరాలు రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మికంగా కీలకమైనవి కావడంతో ఇక్కడ మేయర్ పీఠాలను దక్కించుకుంటే పార్టీకి సంస్థాగతంగా, రాజకీయంగా మరింత ప్రయోజనం ఉంటుందని బీజేపీ అంచనా వేస్తోందట.పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు, స్థానిక బలాబలాలు వంటి సమీకరణలు మేయర్ అభ్యర్థుల ఎంపికలో కీలకంగా మారే అవకాశం ఉంది. ఉత్తరాంధ్రలో తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని బీజేపీ నేతలు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌పై ఒత్తిడి తెస్తున్నారట. అసెంబ్లీ ఎన్నికల్లో సర్దుబాట్ల కోసం ఫాలో అయిన విధానం కాకుండా.. ఇప్పుడు స్థానికంగా పార్టీల బలం, అభ్యర్థుల సామర్థ్యం, వార్డుల వారీగా సమీకరణాలను లెక్కలులోకి తీసుకోవాల్సి ఉంటుంది. విశాఖ, విజయవాడ, తిరుపతి మేయర్ పీఠాల కోసం బీజేపీ పట్టుబడితే.. కూటమిలోని టీడీపీ, జనసేన నుంచి స్పందన ఎలా ఉంటుందో.. కమలం పార్టీ ఆశించినట్లు మేయర్ సీట్లు దక్కుతాయో లేదో చూడాలి మరి. కోసం బీజేపీ పట్టుబడితే.. కూటమిలోని టీడీపీ, జనసేన నుంచి స్పందన ఎలా ఉంటుందో.. కమలం పార్టీ ఆశించినట్లు మేయర్ సీట్లు దక్కుతాయో లేదో చూడాలి మరి.

## స్థానిక ఎన్నికలకు కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

ఎస్ఈసీ అనిల్?చంద్ర పునేఠా వెల్లడించారు. మొత్తం గ్రామపంచాయతీలు 13,278 ఉన్నాయని వివరించారు. అందులో వార్డులు 1,33,128 ఉన్నట్లు తెలిపారు. అన్ని జిల్లాలలోనూ సమగ్రంగా జిల్లా కలెక్టర్లు పోలింగ్ స్టేషన్లు నిర్ణయించారని చెప్పారు. వీటిపై జిల్లాలో అన్ని స్థాయిల్లో ఆగస్టు 23 నుంచి 26 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్?లు తీసుకున్నారని, తుదిగా ఈ సంఖ్య నిర్ణయించినట్టు అనిల్?చంద్ర పునేఠా పేర్కొన్నారు.

మరోవైపు 61 పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో డివిజన్లు, వార్డుల వారీగా ఓటర్ల జాబితాల తయారీ ప్రక్రియ మొదలైంది. సెప్టెంబర్? 3న తుది జాబితాలు ప్రకటిస్తారు. రిజర్వేషన్లు ప్రకటించేందుకు అవసరమైన ఎస్సీ, ఎస్టీ, బీసీల వివరాలను వాటిలో నుంచి గుర్తించనున్నారు. అదేవిధంగా డివిజన్లు, వార్డుల పునర్విభజనపై హైకోర్టులో తాజాగా వేసిన కేసులు, వైఎస్సార్సీపీ సర్కార్?లో పంచాయతీలను నగర పంచాయతీలుగా ఉన్నతీకరించడం, పంచాయతీలు సమీప పుర, నగరపాలక సంస్థల్లో విలీనానికి వ్యతిరేకంగా వేసిన కేసులు కొలిక్కి వచ్చాక మరో 62 నగరాలు, పట్టణాల్లోనూ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు చేస్తారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు అదనంగా 1.50 లక్షల బ్యాలట్ బాక్సుల కోసం తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల ఎన్నికల కమిషనర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా లేఖలు రాశారు. ఆంధ్రప్రదేశ్?లో 50వేలకు పైగా బ్యాలట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయి. ఒకే నెలలో స్థానికసంస్థలకు వరుసగా ఎన్నికలు నిర్వహించాలంటే 2 లక్షల వరకు బాక్సులు అవసరమని అంచనా.

పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో మొదట ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తిచేసి సెప్టెంబర్ రెండోవారంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు కలెక్టర్ల ద్వారా గెజిట్ నోటిఫికేషన్లు అందించాలన్న యోచనతో ఉన్నట్లు తెలిసింది. అనంతరం ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. రెండోదశలో పరిషత్ ఎన్నికలు, మూడోదశలో పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని సర్కార్ భావిస్తున్నట్లు సమాచారం.

## నేడు ఉత్తరాంధ్రకు గోదారమ్మ

-మొదటిపేజీ తరువాయి

ముమ్మరంగా పర్యవేక్షించారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, బెందాళం అశోక్ క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించారు. ఎల్ఎంసీ క్రాస్ రెగ్యులేటర్ గేట్లు, పైలాన్, ఘాట్ రోడ్ల పనులను పర్యవేక్షించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కాలువ ద్వారా తొలి విడతగా 1,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తారు. తద్వారా సుమారు 46,620 ఎకరాలకు సాగునీరు అందనుంది. గోదావరి జలాల రాకతో వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలు తీరుతాయని నేతలు ఆనందం వ్యక్తం చేశారు.

**కొండలను తొలిచి**

పోలవరం జిల్లా నేలకోట వద్ద ప్రారంభమయ్యే ఈ ఎడమ కాలువ, విశాఖ జిల్లాలోని మేఘాద్రిగెడ్డ వరకు కొనసాగుతుంది. ఈ కాలువ మొత్తం పొడవు 213 కిలోమీటర్లు. అందులో ఉమ్మడి విశాఖ జిల్లాలోనే 112 కిలోమీటర్లు ప్రవహిస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాయకరావుపేట నుంచి రాంబిల్లి వరకు 51.1 కిలోమీటర్ల మేర కాలువ నిర్మాణాన్ని కేవలం 26 నెలల్లోనే యుద్ధప్రాతిపదికన పూర్తి చేశారు. ముఖ్యంగా పాయకరావుపేటలోని తాండవ వద్ద సగటున 76 మీటర్ల ఎత్తు ఉన్న కొండలను రెండు కిలోమీటర్ల మేర తొలిచి కాలువ నిర్మించడం ఓ ఇంజినీరింగ్ అద్భుతం.

**కాంక్రీట్ కవచాల్లా అక్విడక్టులు**

గోదావరి జలాలను ఉత్తరాంధ్ర వైపు పరుగులు పెట్టించే క్రమంలో ప్రకృతి సృష్టించిన అడ్డంకులను సైతం అధిగమించారు. అడ్డుగా వస్తున్న వరాహ, పంపా, తాండవ నదులను దాటేలా అద్భుతమైన కాంక్రీట్ కవచాలతో అక్విడక్టులను నిర్మించారు. అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం దార్లపూడి వద్ద వరాహ నదిపై రూ.160 కోట్ల వ్యయంతో భారీ అక్విడక్టు నిర్మించారు. గత టీడీపీ హయాంలోనే ఇది మూడొంతులు పూర్తి కాగా, వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైంది. కూటమి ప్రభుత్వం రాగానే మళ్లీ పరుగులు పెట్టించింది. 1.125 కిలోమీటర్ల పొడవునా 93 పిల్లర్లతో దీనిని నిర్మించారు. ఇందులో ఉన్న మొత్తం 6 కాలువల్లో (ట్రఫ్ వెంట్స్) మూడింటిని నీటి విడుదలకు సిద్ధం చేశారు.

**విద్యార్థులకు ప్రాజెక్టు విశేషాలు**

పోలవరం ప్రాజెక్ట్ ప్రాముఖ్యతను, దీని చారిత్రక నేపథ్యాన్ని భావితరాలకు తెలియజేసేందుకు రాష్ట్ర హోంమంత్రి అనిత ప్రత్యేక చొరవ చూపారు. పాయకరావుపేటలోని పాఠశాల విద్యార్థులను ఆమె స్వయంగా కాలువ నిర్మాణ ప్రాంతానికి తీసుకువెళ్లారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా నీరు ఎలా వస్తుంది? అక్విడక్టులు ఎలా కట్టారు? అనే విషయాలను అధికారుల ద్వారా విద్యార్థులకు వివరింపజేశారు. మ్యాప్‌ల ద్వారా ఇంజినీరింగ్ అద్భుతాలను ప్రత్యక్షంగా తెలుసుకున్న విద్యార్థులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.

"ఉత్తరాంధ్ర సుజల స్రవంతి స్వప్నం సీఎం చంద్రబాబు కృషితో సాకారమవుతోంది. దశాబ్దాల కలను నిజం చేస్తూ గోదావరి జలాలు మన ముంగిటకు రావడం అత్యంత సంతోషకరం. ఈ చారిత్రక ఘట్టాన్ని విద్యార్థులు కూడా తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే వారిని ఇక్కడికి తీసుకువచ్చాం."

"గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేశాం. ఈ జలాలతో ఉత్తరాంధ్ర వ్యవసాయ, పారిశ్రామిక రూపురేఖలు మారిపోతాయి."

## పట్టణ పేదల సొంతింటి కల సాకారం

-మొదటిపేజీ తరువాయి

నిర్మాణానికి ప్రభుత్వాలు రూ.2.89 లక్షల మొత్తాన్ని ఇస్తున్నాయి. ఇకపై పీఎంఏవై-2.0



కింద పట్టణ పేదల కోసం కేంద్రం మంజూరు చేసిన ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు సకాలంలో కేటాయించనుంది.

**జిల్లా వారీగా కేటాయింపు**

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 17,912 గృహాలను జిల్లాల వారీగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. వీటిలో 15,793 ఇళ్లు పట్టణ స్థానిక సంస్థల (యూఎల్?బీ)ల పరిధిలోకి రాగా, మిగిలిన 2,119 ఇళ్లు పట్టణాభివృద్ధి సంస్థల (యూడీఏ)ల పరిధిలోకి వస్తాయి. అత్యధికంగా అనంతపురం జిల్లాకు 1,387 ఇళ్లు కేటాయించాయి. ఆ తర్వాతి స్థానాల్లో పల్నాడు (1,229), శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు (1,057), వైఎస్సాఆర్ కడప (1,053) జిల్లాలు ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాకు అత్యల్పంగా 212 ఇళ్లు మంజూరు అయ్యాయి. వీటి నిర్మాణానికి ఆయా జిల్లాల కలెక్టర్లు అనుమతులు మంజూరు చేస్తారు.

**లబ్ధిదారుల ఇష్టప్రకారమే నిర్మాణం:**

ఇంటి నిర్మాణానికి సంబంధించి కార్పెట్ కనీసం 30 చదరపు మీటర్ల నుంచి గరిష్టంగా 45 చదరపు మీటర్ల మధ్య ఉండాలి. నిర్దేశిత ప్రాంతంలో నిర్మాణానికి వీలుగా ప్రభుత్వం లబ్ధిదారులకు నమూనా డిజైన్లను అందుబాటులో ఉంచుతుంది. లబ్ధిదారులు వారి స్థల పరిస్థితులకు అనువైన డిజైన్‌ను ఎంచుకోవచ్చు. ప్రభుత్వాల నుంచి ఆర్థిక సాయం నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ కానుంది. నిర్మాణానికి వీలుగా ప్రభుత్వం లబ్ధిదారులకు నమూనా డిజైన్లను అందుబాటులో ఉంచుతుంది. లబ్ధిదారులు వారి స్థల పరిస్థితులకు అనువైన డిజైన్‌ను ఎంచుకోవచ్చు. ప్రభుత్వాల నుంచి ఆర్థిక సాయం నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ కానుంది.

# గుణకణపల్లి రామాలయంలో చోరీ:



లింగాల కదిలించే వార్త సెప్టెంబర్ 1

లింగాల మండల పరిధిలోని గుణకణపల్లి గ్రామంలో ఉన్న శ్రీ రామాలయంలో ఘోర చోరీ జరిగింది. అర్ధరాత్రి వేళ ఆలయం తలుపులు విరిచి దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలో దొంగతనం జరిగిన విషయం తెలిసిన వెంటనే లింగాల ఎస్సై జగదీశ్వర్ రెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.ఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్సై, ఆధారాల సేకరణ కోసం వెంటనే క్లూస్ టీమ్‌ను రంగంలోకి దించారు. క్లూస్ టీమ్ సభ్యులు ఆలయ ప్రాంగణంలో వేలిముద్రలు, ఇతర కీలక సాక్ష్యాలను సేకరించారు.ఈ సందర్భంగా ఎస్సై జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... చోరీకి పాల్పడిన దుండగులను త్వరలోనే అరెస్టు చేస్తామని, దొంగిలించిన సొత్తును రికవరీ చేసి ఆలయ కమిటీకి అప్పగిస్తామని స్పష్టం చేశారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు వేగవంతం చేసినట్లు ఆయన వెల్లడించారు.


## రెండవ రోజు భాగవత శబ్దః గ్రహణ యజ్ఞ పఠనం



లింగాల కదిలించే వార్త సెప్టెంబర్ 1

లింగాల మండలం దిగువ లింగాల సీతారామ ఆలయం లో మంగళవారం 2 వ రోజు భాగవత సప్తహ శ్రవణ యజ్ఞ పఠనం కొనసాగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ బమ్మెర పోతన భాగవత భక్త సమాజం దంతపల్లి శాఖ వారి నిర్వహణలో దాతల సహకారంతో దిగ్విజయ వంతంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పవిత్రమైన శ్రావణమాసం నందు భగవంతుని ఆరాధన మరియు పూజలు విశిష్టమైనవని ఈ రకమైనటువంటి కార్యక్రమాలు మనసును ప్రశాంతంగా ఉంచి భగవంతుని ఆరాధించేందుకు దోహదపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు మరియు పాఠకులు పాల్గొన్నారు.

# వైయస్ భారతీ రెడ్డితో చింతకుంట సుధీకర్ రెడ్డి మర్యాదపూర్వక భేటీ




పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 1

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతీ రెడ్డితో పులివెందుల శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి మర్యాదపూర్వక భేటీ నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని రెండు రోజు పర్యటనలో భాగంగా సతీమణి భారతీ రెడ్డితో కలిసి మంగళవారం పులివెందుల చేరుకోగా పులివెందులలోని దివంగత డాక్టర్ ఈసీ గంగిరెడ్డి నివాసం నందు భారతి రెడ్డితో మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

## కూటమి ప్రభుత్వం కూతల, కోతల, వాతల ప్రభుత్వం


### -డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విమర్శ



వేంపల్లె సెప్టెంబరు 1 (కదిలించే వార్త):చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కూతల, కోతల, వాతల ప్రభుత్వంగా మారిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విమర్శించారు. మంగళవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు 40 నుంచి 70 శాతం వరకు పెరిగి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.21,243 కోట్ల అదనపు భారాన్ని వినియోగదారులపై మోపారని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్ర పన్నులు తగ్గించాలని, ఎరువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.ఉత్తరాఖండ్‌లో రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. కుల వివక్షకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీ నాయకులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, ధ్రువకుమార్ రెడ్డి, రామకృష్ణ, చాగలేటి వెంకటేశు, రామాంజనేయరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల పర్యటనలో భాగంగా పులివెందులలో వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి

### - నాయకులను కార్యకర్తలను పేరుపేరునా పలకరించిన జననేత



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 1

రెండు రోజుల పులివెందుల పర్యటనలో భాగంగా వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలతో మమేకమై స్థానిక ఎన్నికల గురించి శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంగళవారం పులివెందుల చేరుకున్న వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకులను కార్యకర్తలను పేరుపేరునా పలకరిస్తూ రానున్న స్థానిక ఎన్నికలను విజయమే లక్ష్యంగా ముందుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాకరాపురం క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు వినతులను అధినేత దృష్టికి తీసుకురాగా వారి సమస్యలను విని వాటిని పరిష్కరించే ప్రయత్నం చేశారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను గ్రామస్థాయి నుంచి ప్రజలకు తెలియజేయాలని, పార్టీ బలోపేతమే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలని ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులను నాయకులు సమన్వయపరచుకొని గ్రామాలు వార్డుల వారిగా కార్యాచరణ రూపొందించుకొని పనిచేయాలని అదేవిధంగా ప్రతిపక్షంపై అధికార పార్టీ బెదిరింపు మరియు దౌర్జన్యాలను నియంత్రించే ప్రయత్నం చేయాలని కార్యకర్తలకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, వైఎస్ఆర్సిపి పాలనలో ప్రజలందరికీ మంచి జరిగిన విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ లక్ష్యంగా ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం కొనసాగించాలని, ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి మరియు ఇతర రాష్ట్రస్థాయి మరియు జిల్లాస్థాయి నేతలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చందమామ కేఫ్ ప్రారంభోత్సవం

### - నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 1

పులివెందులలోని కడప రోడ్డు నందు నూతన హంగులతో రూపొందించినటువంటి చందమామ కేఫ్ ను జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి నిర్వాహకులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం ఉదయం కడప రోడ్డు పాలకేంద్రం ఎదురుగా మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప తన అనుచరులతో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన చందమామ కేఫె జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి సివి దుష్యంత్ రెడ్డి మరియు ఇతర వైకాపా నేతలు అతిథులుగా పాల్గొని ప్రారంభోత్సవం నిర్వహించారు సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ మెరుగైన సేవలతో వినియోగదారుల ఆకాంక్షలను అందిపుచ్చుకొని వ్యాపారంలో రాణించాలని నిర్వాహకులకు అభినందనలతో కూడిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, మైనార్టీ నేత ఓ రసూల్, మాజీ కౌన్సిలర్లు కోటి రమణ, విజయ్ కుమార్ నాయుడు మరియు వైకాపా నేతలు మస్తాన్, చంద్రమౌళి మరి ఇతర వైకాపా శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల్లో సమాచార బోర్డులు,మోదీ చిత్రపటం ఏర్పాటు చేయాలి

### - పులివెందుల మండల బీజేపీ అధ్యక్షుడు వై.నవీన్



పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 01

పులివెందుల నియోజకవర్గంలోని ఏడు మండలాల పరిధిలో ఉన్న ప్రభుత్వ రేషన్ దుకాణాల్లో పూర్తి పారదర్శకత పాటించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ పులివెందుల మండల అధ్యక్షుడు వై.నవీన్ స్థానిక రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కి వినతిపత్రం అందజేశారు.?ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ప్రతి రేషన్ దుకాణంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాటాలను స్పష్టంగా తెలియజేసే సమాచార బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.?ప్రభుత్వ నిబంధనల ప్రకారం గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాన్ని రేషన్ షాపుల్లో ప్రదర్శించాలని ?డీలర్ పేరు,మొబైల్ నంబర్ బోర్డుపై స్పష్టంగా కనిపించేలా ఉంచాలన్నారు.?నిత్యావసర సరుకుల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా,సరైన తూకంతో కార్డుదారులకు సరుకులు అందేలా అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలి.?ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపాల్ రెడ్డి,మాజీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడి మూర్తి శ్రీరాములు,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు వాజ్పేయి నాయుడు,రక్షిత్,శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

# 'పొలం పిలుస్తోంది'తో రైతులకు అవగాహన

### -పంట పొలాలను పరిశీలించి పురుగులు, తెగుళ్ల నివారణపై సూచనలు

### -ఎల్‌నినో ప్రభావంతో తక్కువ నీటితో ఆరుతడి పంటల సాగుకు ఏఓ సూచన







వేంపల్లె సెప్టెంబర్ 1 (కదిలించే వార్త): 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం ద్వారా రైతులకు పంటల సాగు, పంట రక్షణపై అవగాహన కల్పిస్తున్నట్లు వేంపల్లె మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని అలవలపాడు, ముత్తుకూరు గ్రామాల్లో రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. పంటల దిగుబడి పెంపు, పంట రక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు పలు సూచనలు చేశారు.పంటల్లో పచ్చదోమ ఉధృతి వల్ల ఆకుల అంచులు పసుపు లేదా గోధుమ రంగులోకి మారి ముడుచుకుంటాయని తెలిపారు. పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు వ్యవసాయ శాఖ సిఫారసు చేసిన మందులను వినియోగించాలని సూచించారు. తెల్లదోమ ఆకుల కింద కనిపిస్తుందని, తేనెరసం కారణంగా ఆకులపై నల్లమసి ఏర్పడుతుందని వివరించారు. దీని నివారణకు వేప ఆధారిత మందులను ఉపయోగించాలని సూచించారు.అలాగే తామర పురుగు కారణంగా ఆకులపై వెండి రంగు మచ్చలు, గీతలు ఏర్పడి ఆకులు ముడుచుకుంటాయని తెలిపారు. పేనుబంక ఆకులు, కొమ్మలపై గుంపులుగా చేరి రసం పీల్చడం వల్ల ఆకులు ముడుచుకుంటాయని వివరించారు. మిరిడ్ బగ్ పూత, చిన్న కాయలపై రసం పీల్చడం ద్వారా పూత, కాయలు రాలిపోయే అవకాశం ఉంటుందని రైతులకు అవగాహన కల్పించారు.ప్రతి రైతు 11 అంకెల విశిష్ట రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలని ఏఓ బాల గంగాధర్ రెడ్డి సూచించారు. వివిధ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఈ విశిష్ట సంఖ్య అవసరమని తెలిపారు.ప్రస్తుత ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## గండిక్షేత్రంలో శ్రీ వీరాంజనేయస్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి వెలంపల్లి

### - ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి.. ఘనంగా సత్కరించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

గండి సెప్టెంబర్ 1 (కదిలించే వార్త): వైఎస్సార్ కడప జిల్లా చక్రాయపేట మండలంలోని ప్రసిద్ధ గండిక్షేత్రంలో కొలువైన శ్రీశ్రీశ్రీ వీరాంజనేయస్వామిని మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన వెలంపల్లి శ్రీనివాసరావుకు స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘన స్వాగతం పలికి, శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఆయన గర్భాలయంలో కొలువైన శ్రీ వీరాంజనేయస్వామివారిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గుబ్బ చంద్రశేఖర్, రేపాల శ్రీనివాసరావు, కుప్పం ప్రసాద్, మిట్ట కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## గండి ఆంజనేయస్వామి నిత్యాన్నదాన ట్రస్టుకు భక్తుల విరాళాలు


### -రూ.2.91 లక్షలకు పైగా విరాళాల అందజేత.. దాతలకు ప్రత్యేక దర్శనం, ఘన సత్కారం



గండి సెప్టెంబర్ 1 (కదిలించే వార్త): ప్రసిద్ధ గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయస్వామి నిత్యాన్నదాన పథకానికి పలువురు భక్తులు విరాళాలు అందజేశారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో దాతలు విరాళాలను అందించినట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి సి. విశ్వనాథ్, ధర్మకర్తల మండలి చైర్మన్ కల్లూరి వెంకటస్వామి తెలిపారు.కడపకు చెందిన కుప్పు ప్రశాంత్ రాఘవ్, లోహిత దంపతులు నిత్యాన్నదాన పథకానికి రూ.1,85,116లను చెక్కు ద్వారా అందజేశారు. పులివెందులకు చెందిన అంజద్ భాషా రూ.10,016లను నగదు రూపంలో విరాళంగా అందించారు. అలాగే హుండీ యంత్రాల ద్వారా రూ.96,214 విరాళాలు సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు.మొత్తంగా నిత్యాన్నదాన పథకానికి రూ.2,91,346 విరాళాలు అందినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా దాతలకు ఆలయ చైర్మన్, ఈవో చేతుల మీదుగా స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి దాతలను ఘనంగా సత్కరించారు. నిత్యాన్నదాన పథకానికి భక్తులు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఆలయ అధికారులు తెలిపారు.

# శ్రీ నందీశ్వరాలయంలో వైభవంగా పార్వతి అమ్మవారి అలంకరణ

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు.. భక్తుల భక్తిశ్రద్ధలు**



వేంపల్లె సెప్టెంబర్ 1 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని శ్రీ నందీశ్వరాలయంలో పార్వతి అమ్మవారికి మంగళవారం ప్రత్యేక అలంకరణ చేపట్టారు. వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించారు. పసుపు వర్ణ వస్త్రధారణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అర్చకులు ఆకాంక్షించారు.ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన పార్వతి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ఆధ్యాత్మికానందాన్ని పొందారు.

# ఉద్యోగ విరమణ తప్పనిసరి



కమలాపురం కదిలించే వార్త సెప్టెంబర్ 01కమలాపురం : ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని ఎంఈఓలు బేబి, సుభాషిణి తెలిపారు. పెద్దచెప్పలి జడ్పీ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ఎస్ఏ సునీల్ ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా సునీల్ దంపతులను ఉపాధ్యాయులు, విశ్రాం త ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా సన్మానిం చారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రమ శిక్షణ ఎంతో ముఖ్యం అన్నారు. పీఈటీలు, పీడీ లతోనే ఇది సాధ్యం అన్నారు. పెద్దచెప్పలి పీడీ సునీల్ ఎంతో మంది విద్యార్థులను క్రీడాకారు లుగా తీర్చిదిద్దారని కొనియాడారు. ప్రతి ఉద్యో గికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటి లు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రమహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎంఎల్ఏ, ఎం పి



కదిలించే వార్త:- రణస్థలం సెప్టెంబర్ -1, రణస్థలం మండలం, కోటపాలెం పంచాయతీలో కొలువై ఉన్న శ్రీ భద్రమహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందిన ఎచ్చెర్ల శాసనసభ్యులు శ్రీ నడుకుదిటి ఈశ్వరరావు మరియు విజయనగరం పార్లమెంటు సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకొని ప్రార్థించామన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సంచార జాతుల సేవలు చిరస్మరనీయం

**-ఎచ్చర్ల శాసన సభ్యులు ఎన్ ఈ ఆర్**



కదిలించే వార్త :- రణస్థలం

సెప్టెంబర్ - 1, అనకాపల్లిలోని డా.రావు గోపాలరావు కళాక్షేత్రంలో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన "స్ఫూర్తి" సంచార, అర్ధ సంచార విముక్త దివాస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో సంచార, అర్ధ సంచార జాతులు అందించిన సేవలు, వారి త్యాగాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం. వారి అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ , ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగలి గోపి శ్రీనివాస్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అభి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న ఎం ఎల్ ఏ ఎన్ ఈ ఆర్

**-ఎం పి అప్పలనాయుడు**

కదిలించే వార్త :- రణస్థలం

సెప్టెంబర్ - 1,ఎచ్చెర్ల నియోజకవర్గంలోని రణస్థలం మండల కోటపాలెం పంచాయతీలో కొలువై ఉన్న శ్రీ అభి ఆంజనేయ స్వామివారిని ఎచ్చెర్ల ఎమ్మెల్యే శ్రీ నడుకుదిటి ఈశ్వరరావు గారు మరియు ఎంపీ శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు గారు దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇంటింటికి వెళ్లి పెన్షన్ అందజేసిన ఎమ్మెల్యే





కమలాపురం కదిలించే వార్త సెప్టెంబర్ 01 కమలాపురం మండలం పరిధిలోని జంగంపల్లె గ్రామంలో శాసనసభ్యులు పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు ఏమైనా ఉంటే అడిగి తెలుసుకుని ఇంకా ప్రభుత్వం నుంచి ఏమైనా పథకాలు వచ్చాయా రాలేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడున్న వారి సమస్య తెలుసుకొని అక్కడున్న అధికారులతో మాట్లాడటం జరిగింది వారి సమస్య తొందరగా పరిష్కరించే విధంగా చూడాలని ఆయన అధికారులకు ఆదేశించారు పెన్షన్ అర్హులైన వారితో మాట్లాడి వారికి పెన్షన్ పంపిణీ చేసి కూటమి ప్రభుత్వం చేసినటువంటి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే ఆ గ్రామ ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది. అలాగే ఇంకా మీకు ప్రభుత్వం నుంచి ఏమన్నా కావాలా అంటే మేము చేయాల్సింది చేస్తామని ఆ గ్రామ ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ లో ప్రజా సమస్యల పరిశీలన

**- అధికారులతో మాట్లాడిన మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి**



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 1బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న అంబేద్కర్ నగర్ గ్రామంలో మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పశువుల వైద్యశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సీజన్‌లో పశువులకు సోకే వివిధ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పశువుల యజమానులకు అందుబాటులో ఉంటూ తగిన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్యశాలలో ఉన్న పలు సమస్యల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు మేకల సుధాకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తికి ఆటంకం వద్దు.. భద్రతకు విఘాతం వద్దు!

**- వాహనదారులు, వ్యాపారులకు ఎస్సై శివప్రసాద్ పిలుపు**



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 1 జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దర్శనార్థం విచ్చేసే భక్తుల ప్రశాంతతకు, స్థానిక ప్రజల సౌకర్యానికి ఎలాంటి విఘాతం కలగకుండా చూడటమే తమ ప్రాధాన్యమని బ్రహ్మంగారిమఠం ఎస్సై శివప్రసాద్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కూడలి పరిధిలోని వ్యాపారులు, వాహనదారులతో మంగళవారం ఆయన మాట్లాడి పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దర్శనానికై క్షేత్రానికి వచ్చే వేలాది మంది భక్తులకు బాటసారుల కష్టాలు ఎదురుకాకూడదని పేర్కొన్నారు. రోడ్లపై యథేచ్ఛగా వాహనాలు నిలపడం, దుకాణాల ముందరి స్థలాలను ఆక్రమించడం వల్ల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోందన్నారు. ప్రతి ఒక్కరూ కేటాయించిన స్థలాల్లోనే పార్కింగ్ చేసుకోవాలని, వ్యాపారులు హద్దులు దాటకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. క్రమశిక్షణతో కూడిన వాతావరణమే భక్తులకు నిజమైన స్వాగతమని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు

# 15వ వార్డుకు పళ్లెం కృష్ణ సరైన ఎంపిక..!

**- ప్రజల మధ్య ఉంటూ.. సమస్యలపై స్పందిస్తూ.. వార్డు ప్రజల మనసు గెలుచుకుంటున్న పళ్లెం కృష్ణ**



కదిలించే వార్త, ధర్మవరం, సెప్టెంబర్ 1:

ధర్మవరం: 15వ వార్డులో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి అవసరాలపై స్పందించే వ్యక్తిగా పళ్లెం కృష్ణ పేరు స్థానికంగా బలంగా వినిపిస్తోంది. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం అవసరమని భావిస్తున్న పలువురు వార్డు ప్రజలు, పళ్లెం కృష్ణకు బాధ్యతలు అప్పగిస్తే వార్డు అభివృద్ధికి మరింత మేలు జరుగుతుందని అభిప్రాయపడుతున్నారు.ప్రజల సమస్యలను కేవలం వినడమే కాకుండా, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే చొరవ పళ్లెం కృష్ణలో ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. వార్డు అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టే వ్యక్తిగా ఆయనకు ప్రజల్లో మంచి గుర్తింపు ఉందని స్థానికులు తెలిపారు

**అవకాశం ఇస్తే అభివృద్ధిపై ఆశలు**

ప్రజల అభిప్రాయాలను, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పళ్లెం కృష్ణకు అవకాశం కల్పిస్తే 15వ వార్డు అభివృద్ధికి ఆయన తన వంతు కృషి చేస్తారనే నమ్మకం పలువురిలో ఆశ వ్యక్తమవుతోంది. ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి.. సమస్యల పరిష్కారానికి ముందుండే వ్యక్తి.. వార్డు అభివృద్ధిపై స్పష్టమైన ఆలోచన ఉన్న వ్యక్తి కావాలనే అభిప్రాయంతో పళ్లెం కృష్ణ వైపు పలువురు చూస్తున్నట్లు స్థానికంగా చర్చ సాగుతోంది.

# 35వ డివిజన్‌లో కాంగ్రెస్ ఆత్మీయ సమావేశం

**-బండి జకరయ్య**



కడప, సెప్టెంబర్ 1: కదిలించే వార్త రానున్న కడప కార్పొరేషన్ ఎన్నికల్లో 35వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య పిలుపునిచ్చారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి ఆదేశాల మేరకు మంగళవారం 35వ డివిజన్ (నకాష్)లో నాయకులు సమీవుల్లా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బండి జకరయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ప్రజల పక్షాన నిలిచే పార్టీ అని అన్నారు. కడప నగర అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వాల పాత్ర కీలకమని పేర్కొన్నారు.యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ రౌఫ్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ భాష, డీసీసీ కోశాధికారి హరి ప్రసాద్, సిరాజుద్దీన్, శ్యామలమ్మ తదితరులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని కోరారు.రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని బండి జకరయ్య ప్రజలను కోరారు. కార్యక్రమంలో సుధాకర్, సురేంద్ర, మన్నూరు సాబ్, ఆదాము, జోహార్ అహ్మద్, దినకర్, టిసి. రాయుడు, సంతోషమ్మ, కటిక జిలాని, మహబూబ్ బాషా, మహమ్మద్ హుస్సేన్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 5న ఖమ్మంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కార్యవర్గ సమావేశం

## -రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్

కడప సెప్టెంబర్. 1 కదిలించే వార్తవికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన ఖమ్మం జిల్లాలో జాతీయ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్ తెలిపారు. జిల్లాలోని వికలాంగులందరూ ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కడప నగరం వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరై వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం కోసం చేపట్టాల్సిన పోరాటాలు, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. వికలాంగుల సంక్షేమానికి సంబంధించి పలు కీలక డిమాండ్లను సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా వికలాంగులకు సంబంధించిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని, వికలాంగుల వివాహ ప్రోత్సాహక బహుమతిని అందించాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులకు బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని, బ్యాంకు రుణాల పథకాలను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి మండలంలో వికలాంగులకు ఇంటి స్థలాలు కేటాయించి, భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 95 వేల మంది తాత్కాలిక ఉద్యోగులు పింఛన్‌కు దూరమైన పరిస్థితి ఏర్పడిందని, వారికి వెంటనే పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు.



వికలాంగుల హక్కులు, సంక్షేమం, ఉపాధి, రిజర్వేషన్లు, ఆర్థిక సహాయం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన పోరాటాలకు కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, నగర అధ్యక్షుడు ప్రసాద్, మైదుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఓబయ్య, రాజయ్య, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# వణికే చేతికి.. కొండంత ధైర్యం!

## -రేకలకుంట పంచాయతీలో పండగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ
## -పేదరికం ఎవరికీ శాపం కాకూడదన్న కానాల మల్లికార్జున రెడ్డి
## -ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సూచనలతో సక్రమంగా పంపిణీ

తాతా నీకు మందుల ఖర్చులకొచ్చాయ్.. అవ్వా నీకు ఆసరా వచ్చింది..” అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ బ్రహ్మంగారిమఠం మండలంలోని రేకలకుంట వీధుల్లో నవ్వుల పువ్వులు వికసించాయి. కేవలం డబ్బులు ఇవ్వడమే కాదు.. ‘మేమున్నామంటూ’ పలికే పలకరింపులో కనిపించే ఆత్మీయతకు అర్హులైన లబ్ధిదారులు మురిసిపోయారు.మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాలు, మండల టీడీపీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సూచనలతో రేకలకుంట పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం పండగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, స్వయంగా అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ సొమ్మును అందజేశారు.

**వృద్ధాప్యంలో కొండంత ఆసరా కానాల మల్లికార్జున రెడ్డి**

**ఈ సందర్భంగా కానాల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ**

“పేదరికం ఎవరికీ శాపం కాకూడదు. ముఖ్యంగా వృద్ధాప్యంలో,

వికలాంగత్వంలో ఉన్నవారికి ప్రభుత్వం ఇచ్చే పింఛన్ ఒక రూపాయి కాదు.. అదొక కొండంత భరోసా. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే పేదల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తోంది. అర్హత ఉన్న ఏ ఒక్కరికీ పథకాలు అందకుండా పోయే ప్రసక్తే లేదు” అని స్పష్టం చేశారు.అలాగే, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నిరంతర మార్గదర్శకత్వంలో రేకలకుంట పంచాయతీలోని ప్రతి సమస్యనూ పరిష్కరిస్తూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.



**నవ్వులు పూసిన ఇళ్లు..పొంగిపొర్లిన కృతజ్ఞతలు**

చేతికి పింఛన్ సొమ్ము అందగానే వృద్ధులు, వికలాంగుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. “సమయానికి పింఛన్ అందించి మా కష్టాలు తీరుస్తున్న ప్రభుత్వం, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు, నాయకులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం” అంటూ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి రూరల్ కదిలించే వార్త 1 సెప్టెంబర్

తిరుపతిలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్ నందు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపుకు సంబంధించిన సమస్యలపై జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావుతో కలసి తిరుమల వర్కింగ్ జర్నలిస్ట్ కో--ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటి, శ్రీవారి ఎలక్ట్రానిక్ మీడియా, తిరుపతి వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కు చెందిన ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జర్నలిస్ట్ ల ఇంటి పట్టాల మంజూరుకు సంబంధించి పెండింగ్ దరఖాస్తుల స్థితి, లబ్ధిదారుల అర్హతలు, అనువైన స్థలాల లభ్యత, కేటాయింపు విధానాలు మరియు పథకం అమలులో ఎదురవుతున్న వివిధ అంశాలపై కలెక్టర్ సమగ్రంగా చర్చించారు. జర్నలిస్టుల ప్రతినిధులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తూ, అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన ఇళ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్, ఈ అంశాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రికార్డులను పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులను గుర్తించి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, వివిధ శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేసి, నిజమైన అర్హులైన జర్నలిస్టుల దరఖాస్తులను ఎలాంటి ఆలస్యం లేకుండా పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, తిరుపతి



అర్బన్, రూరల్ తహశీల్దార్ జనార్ధన్, సురేష్ బాబు, డిఐపిఆర్ఓ పి.గురుస్వామిశెట్టి, కలెక్టరేట్ అధికారులు, జర్నలిస్ట్ అసోసియేషన్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరులోని కొండమిట్టలో ఓవర్ హెడ్ ట్యాంక్ ను ప్రారంభించిన ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల

చిత్తూరు కదిలించే వార్త 1 సెప్టెంబర్

చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని 28వ వార్డు కొండ మిట్ట, వినాయకపురంలో రూ.31 లక్షల ఎంపీ నిధులతో నూతనంగా నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొండ ప్రాంతంలో ఉన్న స్థానిక ప్రజల అవసరాల కోసం ట్యాంకును నిర్మించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలని ఆలోచనతో అభివృద్ధి పనులు చేయిస్తోందన్నారు. నగరంలో నీటి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు వేగవంతంగా తీసుకుంటోందని, రానున్న రోజుల్లో చిత్తూరు ప్రజలకు నీటి సమస్య లేకుండా శాశ్వత పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నీటి కొళాయి ద్వారా నీటి పంపిణీ ప్రారంభించారు.అనంతరం స్థానికంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. వృద్ధులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు 12వ వార్డు అరుల్ పురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, కూటమి నాయకులు సీకే లావణ్య, కుమారి, కాజూరు బాలాజీ, రాజేష్ కుమార్ రెడ్డి, చిట్టిబాబు, నరేష్, పచ్చయప్ప, క్లస్టర్,యూనిట్, బూత్, డివిజన్ ఇన్చార్జులు పాల్గొన్నారు.



# కడప నగర టీడీపీలో కార్యకర్తల ఆవేదనకు సమాధానం ఎవరు చెబుతారు?

## -కొండ సుబ్బయ్య




కడప, సెప్టెంబర్ 1: కదిలించే వార్త

కడప నగరంలో టీడీపీ బలోపేతం పేరుతో జరుగుతున్న కొన్ని పరిణామాలు పార్టీ కోసం కష్టకాలంలో పనిచేసిన నిజమైన కార్యకర్తల్లో ఆవేదన కలిగిస్తున్నాయని టీడీపీ నాయకుడు కొండా సుబ్బయ్య అన్నారు.2014లో పార్టీ బలోపేతం పేరుతో ఇతర పార్టీల నుంచి కొందరిని తీసుకువచ్చి ప్రాధాన్యత కల్పించగా, 2019లో వారిలో కొందరు వైసీపీ వైపు వెళ్లారని ఆయన పేర్కొన్నారు. 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ అదే తరహాలో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఏళ్ల తరబడి పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తల్లో ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు. కడప నగరంలో పార్టీ కార్యక్రమాలు, పదవులు, అవకాశాల విషయంలో కష్టపడ్డ నాయకులు, కార్యకర్తలకు తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పించాలని కోరారు. నగరంలో జరుగుతున్న పరిణామాలను పార్టీ అధిష్టానం క్షేత్రస్థాయిలో పరిశీలించి కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకోవాలని కొండా సుబ్బయ్య డిమాండ్ చేశారు. పార్టీ బలపడాలి.. కానీ కార్యకర్తలను బలహీనపరిచి కాదు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి వరుసగా ప్రాధాన్యత కల్పిస్తే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు పార్టీ అధిష్టానమే బాధ్యత వహించాల్సి వస్తుంది” అని ఆయన హెచ్చరించారు.

# రాహుల్ గాంధీపై ఫైర్ ను వెంటనే ఉపసంహరించాలి

## -కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్




కడప, సెప్టెంబర్ 1: కదిలించే వార్త

రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్ పోలీసులు నమోదు చేసిన ఫైర్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని కడప సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్ డిమాండ్ చేశారు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు మంగళవారం కడపలోని మహావీర్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ--ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా, రాహుల్ గాంధీకి మద్దతుగా నినాదాలు చేశారు.సయ్యద్ గౌస్ పీర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను అవమానించేలా నిర్వహించిన శుద్ధి కార్యక్రమంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని రాహుల్ గాంధీ కోరినందుకు ప్రతీకారంగానే ఆయనపై ఫైర్ నమోదు చేశారని ఆరోపించారు. రాజకీయ కక్షసాధింపులకు కాంగ్రెస్ పార్టీ భయపడదని అన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంజన్ కుమార్, సౌదాగర్ సాదిక్, ఫజరుల్లా, వెంకట సుబ్బయ్య, మహబూబ్ బాషా, ముబారక్ భాషా తదితరులతో పాటు యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి తుడా పరిధిలోని చెరువుల వద్ద పటిష్ట ఏర్పాట్లు చేయాలి తుడా ఛైర్మన్‌కు నిమజ్జన కమిటీ వినతి



తిరుపతి రూరల్ కదిలించే వార్త 1 సెప్టెంబర్

తిరుపతిలోవినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించే విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలకు తుడా పరిధిలోని ప్రధాన చెరువుల వద్ద అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ వినాయక చవితి నిమజ్జన కమిటీ ప్రతినిధులు తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.తుడా కార్యాలయంలో ఛైర్మన్‌ను కలిసిన కమిటీ సభ్యులు, నిమజ్జనోత్సవాలు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయవంతంగా సాగేందుకు తుడా తరఫున పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ,వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా తుడా అధికారులతో సమీక్షించి అన్ని ఏర్పాట్లు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వినాయక చవితి నిమజ్జన కమిటీ నాయకులు ఆర్ సి మునికృష్ణ సామంచి శ్రీనివాస్ గోపీనాథరెడ్డి కుప్పాల గిరిధర్ కుమార్. వెంకటరాయలు , ప్రతినిధులు, అధికారులు సభ్యులు పాల్గొన్నారు.

# ఆ చేపలు తినొద్దు.. నేపాల్ వరద నీటిలో కొట్టుకొస్తున్న భారీ చేపలు! ప్రభుత్వ హెచ్చరిక

వరదల వేళ అసాధారణంగా భారీ చేపలు కొట్టుకొస్తుండటంతో ప్రభుత్వం ప్రజలను అప్రమత్తం చేసింది. వరద నీటిలో పట్టిన, గుర్తుతెలియని చేపలను తినొద్దని సూచించింది. మురుగునీరు, వ్యర్థాలతో కలుషితమైన చేపలను తింటే వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, తలతిరగడం వంటి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది..పట్నా, సెప్టెంబర్ 1: బీహార్‌లో వరద పరిస్థితులు కొనసాగుతున్న వేళ కొత్త ఆందోళన మొదలైంది. నేపాల్ నుంచి వరద నీటితో పాటు కొన్ని ప్రాంతాలకు అసాధారణంగా భారీ చేపలు కొట్టుకొచ్చినట్లు సమాచారం. ఇలాంటి చేపలను తిన్న తర్వాత కొందరు అనారోగ్యానికి గురైనట్లు కూడా వార్తలు రావడంతో బీహార్ డెయిరీ, ఫిషరీస్ అండ్ యానిమల్ రిసోర్సెస్ డిపార్ట్‌మెంట్‌లోని ఫిషరీస్ డివిజన్ ప్రజలకు కీలక సూచనలు జారీ చేసింది. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు వరద నీటిలో పట్టిన చేపలను తినకూడదని అధికారులు ప్రజలను హెచ్చరించారు. వరదల సమయంలో చెరువులు, నదులు, సరస్సులు, ఇతర నీటి వనరుల నుంచి చేపలు బయటకు వచ్చి.. నీటి ప్రవాహంతో చాలా దూరం ప్రయాణించే అవకాశం ఉంటుంది.ఈ క్రమంలో అవి మురుగునీరు, వ్యర్థాలు, చనిపోయిన జంతువులు, ఇతర కలుషిత పదార్థాలతో ఎక్కువసేపు సంబంధంలోకి రావచ్చు. దీంతో చేపలపై బ్యాక్టీరియా, వైరస్‌లు, ఫంగస్‌లు, ఇతర వ్యాధికారక సూక్ష్మజీవులు చేరే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి కలుషిత చేపలను తినడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అందువల్ల వరద పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చి.. నీటి వనరుల్లోని సహజ కాలుష్య కారకాలు, వ్యాధికారక అంశాలు తగ్గే వరకు వరద నీటిలో పట్టిన చేపలను వినియోగించవద్దని సూచించారు.ఆ చేపలు అసలు తినొద్దు.. హెచ్చరిక వరదల సమయంలో కనిపించే గుర్తుతెలియని లేదా అసాధారణంగా కనిపించే చేపల విషయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఫిషరీస్ డివిజన్ సూచించింది. వరద నీటిలో పట్టిన చేపలను మార్కెట్లలో కొనడం, అమ్మడం లేదా ఆహారంగా ఉపయోగించడం మానుకోవాలని అధికారులు కోరారు. కొత్తగా కనిపించే లేదా పరిచయం లేని చేపలను.. వాటి జాతి, భద్రతపై సంబంధిత అధికారులు నిర్ధారించే వరకు తినడానికి అనువైనవిగా భావించకూడదని స్పష్టం చేశారు. నేపాల్ నుంచి వచ్చిన వరద నీటి ప్రవాహంతో బీహార్‌లోని కొన్ని ప్రాంతాలకు అసాధారణ చేపలు చేరినట్లు వస్తున్న సమాచారంతో.. వాటి గుర్తింపు, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని అధికారులు చెబుతున్నారు.

# కమల్ అమృత్ వాణి-245



పరస్పరం సహాయేన సర్వే సంతు సుఖినః సదా।
ఏకస్య దుఃఖమాపన్నే హస్తం దద్యాత్ సుహృజ్జనః॥


తాత్పర్యం.


మనిషి ఒంటరిగా ఎదగడం కంటే పరస్పర సహకారంతో ఎదగడం గొప్పది.కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడం మానవత్వానికి నిదర్శనం.ఇతరుల బాధను చూసి నిర్లక్ష్యంగా ఉండకూడదు.మనకు చేతనైన చిన్న సహాయం కూడా వారికి ఎంతో విలువైనదిగా మారవచ్చు.సహాయం చేసినప్పుడు ప్రతిఫలాన్ని ఆశించకూడదు.పరస్పర సహకారం కుటుంబాలను, సమాజాలను బలపరుస్తుంది.ఒకరి బలహీనతకు మరొకరి బలం తోడైతే జీవితం సులభమవుతుంది.కష్టంలో చేయూతనిచ్చే చేయి, సంతోషంలో పంచుకునే హృదయం ఇవే నిజమైన మానవత్వానికి గుర్తులు.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం







అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 01 :

శ్రావణమాసం నాలుగో మంగళవారం పురస్కరించుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో కోర్ట్ రోడ్ లోని వరద ఆంజనేయస్వామి దేవాలయంలో ఈరోజు హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. ఈరోజు శ్రీ కళానృత్య నిలయం వ్యవస్థాపకురాలు శ్రీమతి గూడూరు సంధ్య మూర్తి మరియు వారి బృందం సాయి ట్రస్ట్ బృందం 41 సారి హనుమాన్ చాలీసా పారాయణ నీ నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలు వినియోగం జరిగింది ఈ కార్యక్రమానికి శ్రీమతి వై .రుక్మిణిడాక్టర్ విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నారు ఈకార్యక్రమం లోవరదాంజనేయ దేవాలయ కమిటీ అధ్యక్షులు నగేష్ కార్యదర్శి గోపాల్ చౌదరి సాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర నరేష్ విజయభాస్కర్ మహిళా భక్తులు పాల్గొన్నారు

## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

### ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, బంధుమిత్రులతో కలిసి శ్రీవారి సేవలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 01 :

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నేడు ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, బంధుమిత్రులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, అనంతపురం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందేలా స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు.



## విద్యుత్ వ్యవస్థ బలోపేతం ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

### తిరుపతిలో విద్యుత్ శాఖ సీఎండీని కలిసిన ఎమ్మెల్యే

### నూతన సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్లు ఇతర సామగ్రి కావాలని విజ్ఞప్తి

### సానుకూలంగా స్పందించిన సీఎండీ శివ శంకర్



అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 01 :

అనంతపురం నగరంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతంపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఆయన తిరుపతిలో ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో సీఎండీ ఎల్.శివ శంకర్ ను ఆయన కలిశారు. అనంతపురం ఉన్న సమస్యలు, అవసరాల గురించి సీఎండీకి వినతి పత్రం అందజేశారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో విద్యుత్ మౌళిక వసతుల అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నగర విస్తరణ, పెరుగుతున్న గృహ, వాణిజ్య, పారిశ్రామిక విద్యుత్ డిమాండ్‌ను దృష్ట్యా నూతన సబ్ స్టేషన్లను మంజూరు చేయాలని కోరారు. నారాయణపురం పంచాయతీ, రుద్రంపేట, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ల అవసరం ఉందన్నారు. అలాగే విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ఓవర్‌లోడింగ్, వోల్టేజ్ హెచ్చుతగ్గులు వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు 160 ఖవా సామర్థ్యం కలిగిన 20 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు, పాత విద్యుత్ స్తంభాలు, కేబుళ్లు, పాత లైన్ల స్థానంలో కొత్త లైనింగ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతన మౌలిక వసతుల కల్పనకు అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ వద్ద 33/11 ఖఎ ఇండోర్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు పరిపాలనా అనుమతి త్వరితగతిన మంజూరు చేయాలని సీఎండీని కోరారు. అనంతపురం నగర ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదనలను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరారు. దీనిపై సీఎండీ సానుకూలంగా స్పందించారు. అన్ని అంశాలు పరిశీలించి.. అనంతపురం ఎస్ఇకి తగిన ఆదేశాలు ఇస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం అభివృద్ధిలో భాగంగా విద్యుత్ వ్యవస్థ చాలా ముఖ్యమైందన్నారు. ఇక్కడ జనాభా పెరగడమే కాకుండా పారిశ్రామికంగా కూడా విద్యుత్ అవసరం చాలా పెరిగిందన్నారు. అందుకే పెరిగిన అవసరాల దృష్ట్యా అవసరమైన వాటిని మంజూరు చేయాలని సీఎండీ కోరామన్నారు. త్వరలోనే అవి మంజూరవుతాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## అర్బన్ నియోజకవర్గంలో తాగునీటి సమస్య రాకుండా చూడండి

### ఐఏబి సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి

### 4పంచాయతీల్లోని కాలనీలను దృష్టిలో ఉంచుకోవాలన్న దగ్గుపాటి

### నీటి విషయంలో ప్రజల్లో ఉన్న ఆందోళన తొలగించాలన్న ఎమ్మెల్యే






అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 01 :అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో రానున్న వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఐఏబి సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అనంతపురం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధ్యక్షతన జరిగిన సాగునీటి సలహా మండలి సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, జెసి అస్మిత్ రెడ్డి, బండారు శ్రావణి శ్రీ, అధికారులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. అర్బన్ నియోజకవర్గంలో ఉన్న నీటి సమస్యలను ప్రధానంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రస్తావించారు. నగరంలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి అవసరం రోజు రోజుకీ పెరుగుతోందన్నారు. అందుకు తగిన విధంగా ఈ ఏడాది నీటిని కేటాయించాలన్నారు. అంతే కాకుండా 4పంచాయతీల్లోని కాలనీల్లో అప్పుడప్పుడు తాగునీటి సమస్య ఏర్పడుతోందని.. దీనిని కూడా పరిష్కరించాలన్నారు. రానున్న వేసవిలో ఎలాంటి తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందుగానే నీటి నిల్వలు, సరఫరాపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలన్నారు. ఎల్-నినో నేపథ్యంలో ప్రజల్లో నీటి పై తీవ్ర ఆందోళన నెలకొందని.. దీనిని తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. హెచ్చెల్సీ, హంద్రీనీవా నుంచి ఎంత నీరు వస్తోంది.. ఏ రిజర్వాయర్లలో ఎంత నిల్వ చేస్తున్నారు.. ఇది భవిష్యత్ లో ఎంత మేర అవసరాలకు ఉపయోగపడుతుందన్నది స్పష్టతనివ్వాలన్నారు. తాగునీటికి, సాగునీటి ప్రధాన్యతలను ప్రజలకు తెలియజేయాలన్నారు. అలాగే నీటి సమస్యపై రైతులకు కూడా తగిన అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

## 35లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

### కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కూటమి నాయకులు

### రెండేళ్లలో 4పంచాయతీల్లో రూ.60కోట్లతో అభివృద్ధి చేశాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

### అనంతపురం అభివృద్ధిలో దగ్గుపాటి మార్క్ చూపిస్తున్నారన్న ఎంపీ అంబికా









అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 01 :

మూడు దశాబ్దాలకు పైగా ఉన్న సమస్యలకు రెండేళ్లలో పరిష్కారం చూపిస్తూ ముందుకు సాగుతున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని 34వ డివిజన్ మారుతి నగర్ లో ఆయన ఎన్టీఆర్ సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. మారుతి నగర్ లో నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం రుద్రంపేట పంచాయతీ విమలా ఫరూక్ నగర్ లో కూడా ఆయన పింఛన్లు అందజేశారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రతి నెల ఇంటి వద్దకు వచ్చి పింఛన్లు అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. లబ్ధిదారులు పింఛన్ల పంపిణీ పై హర్షం వ్యక్తం చేశారు. ఆలమూరు రోడ్ లోని పీవీకేకే కళాశాల వద్ద 35లక్షల రూపాయలతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో రుద్రంపేట పంచాయతీలో అనేక సమస్యలు నెలకొన్నాయన్నారు. వీటిని ప్రభుత్వంలో ఏరోజు పట్టించుకోలేదన్నారు. అంతే కాకుండా 30 నుంచి 35 ఏళ్ల సమస్యలకు ఈ రెండేళ్లలోనే పరిష్కారం చూపించామన్నారు. ఒక్క రుద్రంపేట పంచాయతీలోనే సుమారు 25 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు ఇతర మౌలిక వసతులు కల్పించామన్నారు. వర్షాకాలంలో నడిమి వంకలో భారీగా నీరు చేరడం వలన రుద్రంపేటలో చాలా కాలనీలు నీట మునుగుతున్నాయన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ కోసం 128 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపామని.. త్వరలోనే ఆ నిధులు మంజూరు అవుతాయన్నారు. పనులు కూడా చేపడతామన్నారు. ఈ రెండేళ్లలోనే 4పంచాయతీల్లో 60 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. ఎక్కడా రోడ్లు, డ్రైనేజీల సమస్య లేకుండా చేస్తున్నామని వివరించారు. మరోవైపు పింఛన్ల పంపిణీలో ప్రజల నుంచి ఎంతో సంతోషం కనిపిస్తోందని.. అయితే కొత్త పింఛన్లు కావాలని కూడా కొంతమంది అడుగుతున్నారన్నారు. త్వరలోనే మూడు లక్షల పింఛన్లు వస్తాయన్నారు. అర్హులు ఎవరైనా సరే పార్టీలకతీతంగా పింఛన్ల పంపిణీ ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ మద్దతుదారులని చాలామందికి పింఛన్లు తొలగించారని విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందాలని తమకు ఆదేశాలు ఇచ్చారని దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో గ్రామాల అభివృద్ధి వేగంగా సాగుతోందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎక్కడ ఏ సమస్య ఉన్నా..వెంటనే స్పందిస్తున్నారన్నారు. అభివృద్ధిలో ఎమ్మెల్యే దగ్గుపాటి వేగం చూపిస్తున్నారని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నాయకులు గోళ్ళ సుధాకర్ నాయుడు, రాజారావు, పాటిల్ మధు కుమార్, నెట్టెం బాలకృష్ణ, భక్తవస్తలం నాయుడు, కదిరప్ప, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సేవల్లో.సమాచార శాఖ పాత్ర అత్యంత కీలకం
## సమాచార శాఖ జోన్-4 ఆర్జేడీ ఎం. వెంకటేశ్వర ప్రసాద్





కడప, కదిలించే వార్త, సెప్టెంబర్ 01 :అక్షరాస్యత పెంపు, పేదరిక నిర్మూలన, వ్యవసాయాభివృద్ధి, ఉద్యోగ,ఉపాధి అవకాశాల కల్పనతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల ఫలాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో సమాచార శాఖ పాత్ర అత్యంత కీలకమని జోన్–4 ఆర్జేడీ ఎం.వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు.మంగళవారం కడపలోని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయాన్ని.జోన్–4 ఆర్జేడీ ఎం.వెంకటేశ్వర ప్రసాద్ తనిఖీ చేశారు.కార్యాలయంలోని పరిపాలనా అంశాలను పరిశీలించి,శాఖాపరంగా నిర్వహిస్తున్న కార్యకలాపాలు,సిబ్బంది విధులపై వివరాలను తెలుసుకున్నారు.అనంతరం కార్యాలయ అధికారులు, సిబ్బందితో సమావేశమై వారి విధులు,బాధ్యతలపై సమీక్షించారు.ఈసందర్భంగా ఆర్జేడీమాట్లాడుతూ.ప్రభుత్వ కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో సమాచార శాఖ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.ముఖ్యంగా అక్షరాస్యత పెంపు,పేదరిక నిర్మూలన, వ్యవసాయాభివృద్ధి, ఉద్యోగ,ఉపాధి అవకాశాల కల్పన వంటి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు,వాటి ప్రయోజనాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ప్రస్తుత కాలంలో సామాజిక మాధ్యమాలు సమాచార వ్యాప్తికి కీలక వేదికలుగా మారాయని, ఫేస్‌బుక్,యూట్యూబ్,ఎక్స్,ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికలను సమర్థవంతంగా వినియో గించు కోవాలని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు,వాటిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేలాసమాచారాన్నిఅందించాలన్నారు ప్రజలు,ప్రజా ప్రతినిధులు, అధికారులు,పాత్రికేయుల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని కోరారు .జోన్–4 పరిధిలో సమాచార శాఖను మరింత పటిష్టం చేయడంతో పాటు పాత్రికేయులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సిబ్బంది తమ విధులను బాధ్యతతో నిర్వర్తిస్తూ శాఖ ప్రతిష్ఠను పెంపొందించేలా పనిచేయాలనిసూచించారు.ఈ సందర్భంగా ఏడి రమేష్, డీఇఇఇ శ్రీనివాసరావు, పిఆర్వో రవికుమార్, ఏవీఎస్ నాగయ్య,సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాషా తదితరులు ఆర్జేడీ ఎం.వెంకటేశ్వర ప్రసాద్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి, దుశ్శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్లు సదాశివయ్య,ఫోటోగ్రాఫర్ సొహైల్,టైపిస్టులు శ్రీవాణి,వర్ధిని,రికార్డ్ అసిస్టెంట్ లక్ష్మీపతి, అజ్మతుల్లా, టీఏ హరిబాబు,వీరారెడ్డి,విజయ కుమారి,షాహీనా బేగం,ముంతాజ్ బేగం,సునీత, సుభాషిణి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సలహామండలి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జెసి



తాడిపత్రి, కదిలించే వార్త, సెప్టెంబర్ 01 :

అనంతపురంలోని కలెక్టరేట్ లో నిర్వహించిన సాగునీటి సలహా మండలి సమావేశంలో తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లాలో సాగునీటి లభ్యత, రైతుల సాగు అవసరాలపై అధికారులతో చర్చించారు. తాడిపత్రి నియోజకవర్గంలో రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## పేరూరు ప్రాజెక్టుకు వెలుగులు, భద్రత కోసం సీసీ కెమెరాలు

### 35లక్షలతో ఏర్పాటు చేసిన వాటిని ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత

### రామగిరి - పేరూరు డబల్ రోడ్డు బ్రిడ్జి పనులను పరిశీలించిన సునీత

### పనులు వేగవంతంగా చేయాలని ఆదేశం

### పేరూరు ప్రాజెక్టు నిర్వహణ, సంరక్షణపై ప్రత్యేకంగా ఫోకస్



రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 01 :



పేరూరు ప్రాజెక్టు నూతన శోభ సంతకరించుకుంది. గత ఐదేళ్లుగా నిర్వహణ, సంరక్షణ లేక అధ్వాన్న స్థితిలో ఉన్న ఆనకట్ట మరియు స్పిల్ వే పై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. రూ.35లక్షల రాష్ట్ర విపత్తు నిర్వహణ నిధులతో ఎలక్ట్రికల్ లైట్స్, ఫ్లడ్ లైట్స్, సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయించారు. మంగళవారం సాయంత్రం వీటిని స్థానిక టీడీపీ నాయకులు, అధికారుల సమక్షంలో ప్రారంభించారు. అనంతరం ప్రాజెక్టుపై నడుస్తూ విద్యుత్ లైట్లను, సీసీ కెమెరాలను పరిశీలించారు. అంతకుమందు రామగిరి మండలం దుబ్బార్లపల్లి సమీపంలో 50.075 కిలోమీటర్ వద్ద జరుగుతున్న నూతన బ్రిడ్జి నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు. పనులు ఎంత వరకు వచ్చాయి, నాణ్యత ఎలా ఉందన్న విషయాలను ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. పనులు వేగవంతంగా చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. జీడిపల్లి నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరందించాలని 804కోట్లతో పనులు మొదలు పెట్టామన్నారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో ఒక్క అడుగు కూడా పని చేయలేదన్నారు. భూమిలిచ్చిన రైతులకు కూడా పరిహారం ఇవ్వలేదన్నారు. భూగర్భజలాలు కూడా పూర్తిగా అడుగంటాయన్నారు. వారు చేసిన పాపం వలనే ఇంత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. అయితే మళ్లీ అధికారంలోకి రాగానే పనులు పునఃప్రారంభించామన్నారు. పేరూరు ప్రాజెక్టుపై గతంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలు, యంత్రాలను కొందరు ధ్వంసం చేస్తున్నారన్నారు. దీనిని అదుపు చేయాలని గతంలో చాలా ప్రయత్నాలు చేశామన్నారు. కొందరు ఉద్దేశ్యపూర్వకంగా చేయడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. అందుకే వీటిని కంట్రోల్ చేయడానికి ఇక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. డ్యాంపై ఎవరైనా ఇష్టమొచ్చిన చేస్తే కచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు. అంతే కాకుండా పేరూరు జలాశయాన్ని పర్యాటక ప్రాంతంగా మార్చేలా ఇవాళ ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్ లో ప్రాజెక్టుకు నీరందించడమే కాకుండా దీనిని పర్యాటక ప్రాంతంగా మారుస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు...

## శానిటేషన్ కార్యదర్శులు తప్పనిసరిగా రోజూ రెండు పూటలా మాస్టర్ - హాజరు - సమయపాలన తప్పనిసరి - పారిశుధ్యంపై కమిషనర్ యం. జస్వంత రావు - సమీక్ష

అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, సెప్టెంబర్ 01 :అనంతపురం నగర పారిశుధ్యం మెరుగుపరిచేందుకు కమిషనర్ యం. జస్వంత రావు ఈరోజు తన ఛాంబర్ నందు వీఎూ డా. రాజా రవీంద్ర చౌదరి, శానిటరీ ఇన్స్పెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.నగర పారిశుధ్య విభాగంలోని ప్రతి ఒక్కరూ – శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రీలు, పారిశుధ్య కార్మికులు డ్యూటీలో ఉండగా కచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఉదయం 5.30 నుండి 10.30 గం.ల వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 5.30 గం.ల వరకు ఫీల్డ్ లోనే ఉండి విధులు నిర్వహించాలి. మధ్యలో ఎక్కడా నిర్లక్ష్యం, ఆలస్యం చేయరాదు. సమయపాలన పాటించక పోయినా, విధులకు గైర్హాజరైనా, విధుల్లో నిర్లక్ష్యం వహించినా జజూూ రూల్స్ ప్రకారం కఠిన డిసిప్లినరీ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పని వేళల్లో కూర్చోవడం, గంటల తరబడి హోటల్స్ దగ్గర కూర్చోవడం చేస్తే ఆ రోజు జీతం కట్ చేయడం జరుగుతుందని, దీనికి పూర్తి మానిటరింగ్ బాధ్యత వా×, వీఎూ లదేనని స్పష్టం చేశారు. ఇంటింటా చెత్త సేకరణ వాహనాలు తప్పనిసరిగా రోజుకు రెండు ట్రిప్పులు కంపోస్ట్ యార్డుకు తరలించాలి.ఖాళీ స్థలాల యజమానులకు విజ్ఞప్తి.ఈ నెల 15వ తేదీ లోపు నగరంలోని ఖాళీ స్థలాలన్నీ క్లీన్ చేయాలని ఆదేశించారు. నగరంలోని ఖాళీ స్థలాల యజమానులు తమ సొంత ఖర్చులతో తమ స్థలాలను శుభ్రం చేయించుకోవాలని మున్సిపాలిటీ తరపున కోరడమైనది. గడువులోగా శుభ్రం చేయని వారి స్థలాలను మున్సిపాలిటీ వారే శుభ్రం చేసి, అయ్యే ఖర్చు మరియు జరిమానాను యజమానుల నుండి వసూలు చేస్తామని హెచ్చరించారు. విధుల్లో ఉన్న ప్రతి పారిశుధ్య కార్మికుడు తప్పనిసరిగా ఏప్రాన్, గ్లౌజులు ధరించాలని, ప్రతి ఒక్కరికి త్వరలోనే గుర్తింపు కార్డులు (ID Cards)



అందజేస్తామని కమిషనర్ తెలిపారు.. నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని కమిషనర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు గోపాల్, నాగరాజు, ఆంజనేయులు, విజయ్ కుమార్, శివయ్య, గానే నాయక్. తదితరులు పాల్గొన్నారు.

## 10వ డివిజన్, రాజమ్మ నగర్ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, మాజీ కార్పొరేటర్ పావురాల శేఖర్

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 01 :

ఈ సందర్భంగా పోతుల లక్ష్మీనరసింహులు మాట్లాడుతూ......

పేదల సంక్షేమమే లక్ష్యంగా.. ప్రతి కుటుంబానికి అండగా.. ప్రతి అవ్వాతాతకు భరోసాగా.. కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ పెన్షన్ వారి జీవనానికి ఎంతో తోడ్పాటును అందిస్తోంది.

గతంలో పెన్షన్ కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న పేదలకు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటోంది.

పెన్షన్ అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు.. వయస్సు పైబడిన అవ్వాతాతలకు, జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్న అక్కచెల్లెమ్మలకు, దివ్యాంగులకు ప్రభుత్వం అందించే భరోసా, ఆత్మగౌరవానికి ప్రతీక.

ప్రతి నెలా నిర్ణీత సమయంలో పెన్షన్ అందించడం ద్వారా లబ్ధిదారులు తమ రోజువారీ అవసరాలను తీర్చుకోవడంతో పాటు మందులు, వైద్యం, కుటుంబ అవసరాలకు ఈ మొత్తాన్ని ఉపయోగించుకునే అవకాశం కలుగుతోంది.

“పేదవాడి ముఖంలో చిరునవ్వే ప్రభుత్వ విజయానికి కొలమానం” అనే ఆలోచనతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోంది.

అలాగే రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో శ్రీ నారా లోకేష్ నాయకత్వం, ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న కృషి అభినందనీయం.



ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించి, వారి సమస్యలను తెలుసుకుని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది.


పేదల సంక్షేమం కోసం.. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం.. వృద్ధులకు, దివ్యాంగులకు అండగా.. ప్రతి కుటుంబానికి భరోసాగా.. కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది అన్నారు.

## సాయి నగర్‌లో ఘనంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

### ప్రతి అర్హుడి గడపకు సంక్షేమం చేర్చడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం -- హరీష్ బాబు

### అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే మా ధ్యేయం -- హరీష్ బాబు

### ప్రతి అర్హుడి గడప తట్టే వరకు సంక్షేమం ఆగదు: హరీష్ బాబు



ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 01:-- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోందని హరీష్ బాబు పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, సూచనల మేరకు మంగళవారం ధర్మవరం పట్టణంలోని 22వ వార్డు సాయి నగర్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరీష్ బాబుతో పాటు బీజేపీ నాయకులు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... రాష్ట్రంలోని వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు, ఇతర అర్హులైన పేద, బలహీన వర్గాలకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ ఒక ఆర్థిక భరోసాగా నిలుస్తోందన్నారు. ప్రతి నెలా పింఛన్ అందడం ద్వారా లబ్ధిదారులు తమ రోజువారీ అవసరాలను తీర్చుకోవడంతో పాటు కుటుంబ సభ్యులపై ఆర్థికంగా ఆధారపడాల్సిన పరిస్థితి కొంతవరకు తగ్గుతోందని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని హరీష్ బాబు అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఎలాంటి వివక్షకు తావులేకుండా, పారదర్శకంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. పేదల కళ్లలో ఆనందం చూడటం, వారి జీవితాల్లో ఆర్థిక భరోసా కల్పించడం ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం. పింఛన్



కోసం లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా వారి గడప వద్దకే వెళ్లి పింఛన్ అందించే విధానంతో ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువవుతోంది అని హరీష్ బాబు తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలో కూడా మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచనలు, మార్గదర్శకత్వంతో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా బీజేపీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని తెలిపారు. పింఛన్ పంపిణీ సందర్భంగా లబ్ధిదారులతో హరీష్ బాబు ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్ సక్రమంగా అందుతోందా, ఏవైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలను తెలుసుకుని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మంత్రి సత్యకుమార్ యాదవ్, నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో నిరంతరం పనిచేస్తామని హరీష్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఓం ప్రకాష్ గౌడ్, స్థానిక ప్రజలు, పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మవరం యువతకు ఉద్యోగాల పండుగ... సెప్టెంబర్ 8న మెగా జాబ్ మేళా

### సెప్టెంబర్ 8న మెగా జాబ్ మేళా... పోస్టర్ ఆవిష్కరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు...

### కంపెనీలే ధర్మవరానికి... ఉద్యోగాలే యువతకు!

### సెప్టెంబర్ 8న మెగా జాబ్ మేళా... పోస్టర్ ఆవిష్కరణ

### 100కు పైగా ప్రముఖ జాతీయ కంపెనీలతో భారీ ఉద్యోగ మేళా

### మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో మెగా జాబ్ మేళా

### నిరుద్యోగ యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మంత్రి సత్యకుమార్ చొరవతో యువతకు బంగారు అవకాశం...

### ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, డీఎస్పీ జగన్నాథ్ రాజు, ధర్మవరం మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్య, హరీష్ బాబు

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 01:-- ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో, రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ గారి ప్రత్యేక చొరవతో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ధర్మవరం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, ధర్మవరం డీఎస్పీ బీవీ జగన్నాథ్ రాజు, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు.



# జై..జపాండి




ఆసియా తూర్పు భాగంలోని జపాన్‌కు, ఐరోపాలోని స్కాండినేవియా ప్రాంతానికి పెద్దగా పోలికలు లేవు. ఒక్క గృహాలంకరణ విషయంలో మాత్రం.. ఉమ్మడి అభిరుచులు ఉన్నాయి. జపాన్‌లోని జపా, స్కాండినేవియాలోని ఆండీలను కలపగా ఏర్పడిన గృహాలంకరణ శాస్త్రమే జపాండి. మినిమలిజం జపాండి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధమైన మెటీరియల్‌నే ఉపయోగిస్తారు. ప్లాస్టిక్, ఫైబర్ నిషిద్ధం. తేలికైన రంగులనే ఎంచుకుంటారు. ముదురు వర్ణాలు దూరం దూరం. సహజమైన వెలుగులకు విలువ ఇస్తారు. కృత్రిమ విద్యుత్ దీపాలు దాదాపుగా ఉండవు. చెక్క లేదా రాతితో చేసిన అలంకరణ వస్తువులు వాడతారు. ప్రతి మూలా పూలకుండీ ఉండాల్సిందే. గదిని ఫర్నిచర్‌తో నింపేయకుండా.. ఒకటి రెండు వస్తువులకే పరిమితం చేస్తారు. గదిలోకి సహజమైన వెలుతురు ధారాళంగా వచ్చేలా చూస్తారు. ఈ శైలిలో దాదాపుగా కర్టెన్లు ఉండవు. సూర్యకాంతిని అడ్డుకోవడం పాపమని నమ్ముతారు. తెలుపు, తేలికైన ఇసుక రంగు, లేత గచ్చకాయ రంగులకు జపాండి అలంకరణలో పెద్దపీట వేస్తారు. లేత బూడిద, లేత గులాబీ, లేత నీలం, లేత ఆకుపచ్చ రంగులనూ జొప్పిస్తారు. ఫర్నిచర్ విషయానికి వస్తే రోజువారీ వాడుకలో పనికొచ్చే వాటికే స్థానం. అవసరానికి ఉపయోగపడని వస్తువు ఎంత అందంగా ఉన్నా.. వృథాయే అంటుంది జపాండి.



# అచ్చం అమ్మ చేయిలా..

అమ్మ అరచేయి పొట్ట మీద జోకొడుతుంటేనే బుజ్జి పాప నిద్రపోయేది. ఆ చేయి పక్కకు జరిగిందో నిద్రలేచే పిల్లలు ఎందరో. కానీ ఎంత సేపని చేయి తీయకుండా కూర్చోగలం. అలాంటి సందర్భాల్లో చక్కగా ఉపయోగపడేలా 'బేబీ స్లీప్ సూతింగ్ పామ్ పిల్లోస్' దొరుకుతున్నాయి. ఇవి అచ్చంగా నూలుతో చేసినవి. మనుషుల చేతిని పోలి ఉంటాయి. అంతేకాదు, మీద చేయి వేసినట్టే అనిపించేందుకు కాస్త బరువు జోడించి రూపొందిస్తున్నారు. అందువల్ల ఈ 'చేయి దిండు'ను పాపాయి మీద ఉంచితే తన మీద ఎవరో చేయి వేసుకుని పడుకున్న అనుభూతిని పొందుతారు. హాయిగా నిద్రపోతారు. జాకీ అనే మరో సంస్థ కూడా జాకీ హగ్ పేరిట ఈ తరహాలో పిల్లలను చుట్టేసేలా.. చేతులను పోలిన దిండ్లను తయారు చేస్తున్నది. ఇవి కూడా బిడ్డలను నిద్రపుచ్చడానికి పనికొస్తాయి. వీటితో ఇటు అమ్మ ఎంచక్కా పనిచేసుకోవచ్చు, పాపాయి హాయిగా బజ్జోవచ్చు. ఐడియా అదిరింది కదూ!



# వెండికి వెలకట్టలేం


చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా.

వెండికి వెలకట్టలేం

చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా. ఇటీవల, ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో నిపుణులు రజతాన్ని ఆకాశానికి ఎత్తేశారు. గాలిలోని ఆక్సిజన్, సల్ఫర్ కణాల ప్రభావంతో వెండి రంగు మారుతుంది. కాబట్టి, గాలి చొరబడని సంచిలో వెండి వస్తువులను భద్రపరచాలి. ఒక్కో వస్తువును ఒక్కో కాగితంలో చుడితే.. వెండి పాత్రల మీద గీతలు పడకుండా కాపాడుకోవచ్చు. వెండిని భద్రపరిచే పాత్రలో ఓ బొగ్గు ముక్క లేదా సిలికా జెల్ ప్యాక్ కనుక వేస్తే.. అవి గాలిలోని తేమను శోషించుకుంటాయి. వెండి కళాత్మక వస్తువులకు వెల్వెట్ లేదా మైక్రోఫైబర్ ప్యాకింగ్ ఉత్తమం. రజతం అత్యుత్తమ పెట్టుబడి మార్గం కూడా. ద్రవ్యోల్బణాన్ని నిలువరించే శక్తి దీనికి ఉంది. ఆభరణాల మార్కెట్‌లో బంగారానికి ఉన్నంత ఆదరణ వెండికీ ఉంది. నిజానికి ట్రెండీ నగల తయారీ వెండితోనే సాధ్యం.

# గోడలపై.. ఘోరారణ్యం!

బాల్కనీలో తోటలనూ, కుండీల్లో మొక్కలనూ పెంచడం కాదు.. గోడల మీద ఏకంగా అడవుల్ని సృష్టించండి. అతిథులను ఆశ్చర్యానికి గురిచేయండి. ఇదీ ఓ కళే. ఓ చిన్న ఫ్రేమ్‌తో సరిపెడతారా, మొత్తం గోడకు విస్తరిస్తారా అన్నది మీ ఇష్టం. 'మోస్ వాల్ ఆర్ట్' ఇప్పుడు ఇంటీరియర్ డిజైనింగ్‌లో సరికొత్త ట్రెండ్. కార్పొరేట్ ఆఫీసుల ముస్తాబులోనూ భాగం అవుతున్నది. మొక్కలు, ఎండు కొమ్మలు, చిన్నచిన్న రాళ్లు, ఎండిన వేళ్లు, 0పూలు.. ఇవే ముడిసరుకు. అంత ఓపిక లేనివారికి ఆన్‌లైన్‌లో రెడీమేడ్‌గానూ దొరుకుతున్నాయి. వీటివల్ల ఇంటికి కొత్త అందం వస్తుంది. ఆహ్లాదంగానూ అనిపిస్తుంది.





Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710